సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 282 పేజీలు: 8 మంగళవారం 25-2-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

# సుపరిపాలన దిశగా అడుగులు

- ఏపీలో మరో విప్లవం.. బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ
- కొత్త వాణిజ్య కారిడార్ల ఆవిష్కరణకు సిద్ధం
- పేదరిక రహిత సమాజం లక్ష్యంగా పాలసీలు
- నిలిపేసిన 74 కేంద్ర పథకాల పునరుద్ధరణ
- డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై కొత్త విధానం
- ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047
- బడ్జెట్ ప్రసంగంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ వెల్లడి
- గవర్నర్ నోట కందుకూరి మాట
- ఆత్మగౌరవం, ఆర్థిక స్థిరత్వం లక్ష్యంగా..



## ఎస్ఎల్‌బీసీ సొరంగం.. మళ్లీ కూలింది!



- అడుగడుగునా అవాంతరాలు
- టన్నెల్‌లో తొలగని బురద.. మరింత పెరిగిన ఊటనీరు
- బయటకు పంపేందుకు పనిచేయని కన్వేయర్ బెల్టు
- పొక్లెయినర్ పంపినా మట్టి, రాళ్లు తరలించే వ్యవస్థ కరువు
- 13.62 నుంచి 13.63 కి.మీ. వరకు వీక్‌జోన్‌గా నిర్ధారణ
- సహాయక చర్యల్లో ర్యాట్‌హోల్ మైనర్లు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది
- పుష్ కెమెరాలు, ప్రోబోస్కోప్‌లతో గ్యాప్‌లు గుర్తించే ప్రక్రియ
- అర్ధరాత్రి నుంచి రాళ్ల తొలగింపు ప్రారంభమయ్యే అవకాశం

మహబూబ్‌నగర్ :శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు చేపట్టిన సహాయక చర్యలు వేగంగా సాగడంలేదు. సహాయక బృందాలకు అడుగడుగునా అవాంతరాలు ఎదురవుతున్నాయి. టన్నెల్ పైకప్పు కూలిన ప్రమాద స్థలం చాలా దూరంలో ఉండటంతో శకలాలు, మట్టి దిబ్బలు, బురద తొలగింపు ప్రక్రియ ఇంకా ప్రారంభం కావడంలేదు. సొరంగంలో ఇంకా 2.5 మీటర్ల మేర బురద అలాగే ఉండటంతో అక్కడి నుంచి ఘటనా స్థలం వద్దకు నడవడం చాలా కష్టంగా మారింది. పైగా, ఆదివారంతో పోల్చితే ఊటనీరు మరింత పెరిగింది. ఇప్పటికీ నిమిషానికి దాదాపు

## మనం యుద్ధ రంగంలో ఉన్నాం



2లో

- క్షేత్ర స్థాయిలో ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- టీడీపీ ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలాయి
- విజయం దిశగా అడుగులు వేయాలి.. ప్రజలకు తోడుగా, వారితో ఉంటే గెలుపు సాధించినట్లే
- వారి తరపున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు
- పార్టీ కోసం, ప్రజల కోసం పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు.. నాదీ భరోసా
- శాసన సభలో మనం ఒక్కరమే ప్రతిపక్షం..

## బీఆర్ఎస్ స్కాంలను సీబీఐకిచ్చే దమ్ముందా?

చీకటి ఒప్పందాలు మీరు చేసుకుని మాపై బురద జల్లుతారా?

సీఎం రేవంత్‌కు సంజయ్ కౌంటర్

2లో





‘సూటిగా కేసీఆర్‌ను అడుగుతున్నా

# మీ ఓట్లెవ్వరికని..?’

- అందుకే కేసీఆర్, కేటీఆర్‌కు బీజేపీ రక్షణ
- వారిని కాపాడుతున్నది కిషన్‌రెడ్డి, సంజయ్‌యేప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును
- అమెరికా నుంచి ఎందుకు రప్పించట్లేదు
- ఫామ్‌హౌసలోంచి సర్కార్‌పై కేసీఆర్ కుట్రలు
- కేసీఆర్, కేటీఆర్, కవిత ఎవరికి ఓటేస్తారు?
- కాంగ్రెసను ఓడించాలని అనడంలో మతలబేంటి?
- మేం కులగణన చేపడితే.. బీజేపీ కుట్రలు
- పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి

నిజామాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టు కాకుండా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లే కాపాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ కేసులో నిందితులైన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు అమెరికాకు పారిపోతే.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కి ఇది సాధ్యం కావడంలేదా? అని ఎద్దేవా చేశారు. ఆ ఇద్దరిని రాష్ట్రానికి తీసుకువచ్చిన 48 గంటల్లోనే తాము బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తామని

- మిగతా 2వ పేజీలో

## వివాదంలో ఢిల్లీ సీఎం



ఢిల్లీ : సీఎం రేఖా గుప్తా వివాదంలో చిక్కుకున్నారా? అంటే అవుననే అంటున్నారు ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను సీఎం రేఖా గుప్తా అవమానించారని ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏం జరిగింది? ఢిల్లీ సీఎం కార్యాలయంలో బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులైన అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని, ఆ ఫొటోల స్థానంలో మహాత్మా గాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని రేంద్రమోదీ ఫొటోలను ఉంచినట్లు ఆప్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఆప్‌నేత, ఢిల్లీ మాజీ సీఎం అతిషీ మర్లేనా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫొటోల్ని పోస్ట్

- మిగతా 2వ పేజీలో



## కుంభమేళాపై లాలూవి అసభ్యకరమైన వ్యాఖ్యలు

పశువుల దాణా మెక్కినోళ్లు రైతుల గురించి ఆలోచిస్తారా?

ప్రధాని నరేంద్ర మోదీ విమర్శ

‘పీఎం కిసాన్’ విడుదల కుంభమేళాను విమర్శించే వారు రాబందులు, పందులు యూపీ సీఎం యోగి వ్యాఖ్య

భాగల్పూర్, భోపాల్, ఫిబ్రవరి 24: మహా కుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూ ‘అసభ్యకరమైన’ వ్యాఖ్యలు చేశారని ప్రధాని మోదీ మండిపడ్డారు. బిహార్‌లో ‘ఆటవిక రాజ్యాన్ని’ తెచ్చినోళ్లు కుంభమేళా గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని భాగల్పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ, లాలూపై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఐక్యతను కుంభమేళా వేడుక నిదర్శనం అని.. ఐరోపా జనాభాకు మించి ప్రయాగ్‌రాజ్‌లో భక్తులు పుణ్యసాన్నాలు చేశారని, బిహార్ నుంచీ పెద్ద సంఖ్యలో భక్తులు కుంభమేళాకు వచ్చారన్నారు. అయితే ‘ఆటవిక రాజ్యం వాళ్లు’ మన సంస్కృతి,

- మిగతా 2వ పేజీలో

# మనం యుద్ధ రంగంలో ఉన్నాం

అమరావతి: ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటాన్ని కొనసాగిస్తామని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(%ూ ఙుస్త్రుఅ వీశీష్త్రుఅ =వఎఎవ%) పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో తీవ్ర వ్యతిరేకత నెలకొందని.. టీడీపీ ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలిపోయాయని ధ్వజమెత్తారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. 'మనం యుద్ధరంగంలో ఉన్నాం.. విజయం దిశగా అడుగులు వేయాలి.. ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేయాలి.. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరఫున పోరాటం చేయాలి.. ప్రజలకు తోడుగా ఉంటూ వారితో మమేకమైతే గెలుపు సాధించినట్లే. ప్రజా సమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయవద్దు. మనం వేసే ప్రతి అడుగూ పార్టీ ప్రతిష్టను పెంచేదిలా ఉండాలి. ఎక్కడా రాజీ పడకూడదు' అని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నా. మీ భవిష్యత్తుకు నాది భరోసా. నేను మరో 30 ఏళ్లు రాజకీయాలు చేస్తా. పార్టీ కోసం, ప్రజల కోసం గట్టిగా పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లు మూసుకుని తెరిచేలోగా ఏడాది గడిచిపోతోంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు. ప్రజల తరఫున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం కాబట్టే ఎన్నో క్లిష్ట పరిస్థితులు అధిగమించాం. ఇంత దూరం ప్రయాణం చేశాం. దేవుడు మనల్ని అందరినీ తప్పకుండా ఆశీర్వదిస్తాడు.

**అందుకే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు..**

అసెంబ్లీలో మనం మినహా వేరే ప్రతిపక్షం లేదు. ప్రతిపక్ష హోదా ఇస్తే.. హక్కుగా మనకు సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడితో దాదాపు సమాన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. ఆ భయంతోనే ప్రతిపక్ష హోదాను ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. శాసన సభలో మనం ఒక్కరమే ప్రతిపక్షం. అందుకే విపక్ష హోదా అడుగుతున్నాం. సభలో ప్రతిపక్షం స్వరాన్ని వినాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాలి. నేను ఏ అంశంపై మాట్లాడినా నిందలకు, దూషణలకు దూరం. ప్రతి అంశాన్నీ ఆధారాలు, రుజువులతో మాట్లాడతా. నా ప్రసంగాల్లో కూడా చాలా సార్లు సభలో చంద్రబాబునాయుడు ఉంటే బాగుండేదని చెప్పా. అయితే ప్రభుత్వ స్వరం మినహా వేరే స్వరం వినపడకూడదన్నట్లు అసెంబ్లీని తయారు చేశారు. పేదల ఇళ్ల కాలనీల పేర్లు కూడా మారుస్తున్నారని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశంలో ప్రస్తావించగా.. "ఎవరు ఇళ్ల స్థలాలిచ్చారో, ఎవరు కాలనీలు ఏర్పాటు చేశారో ప్రజలకు తెలుసు. విజయవాడలో అంబేడ్కర్ స్మృతివనాన్ని మనమే నిర్మించాం. కానీ పేరు తీసేయాలన్న దురుద్దేశంతో ఏకంగా అంబేడ్కర్ విగ్రహం మీదే దాడికి దిగారు. ఈ ప్రభుత్వం ఆదేశాలతోనే అదంతా జరిగింది. అధికారులే స్వయంగా దీనికి ఒడిగట్టారు. మరి స్మృతివనం ఎవరు కట్టారో ప్రజలకు తెలియదా? ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా ప్రజలకు నేరుగా రూ.2.73 లక్షల కోట్లు అందించి మనం మంచి చేశాం. ఇవాళ మనమిచ్చిన పథకాలన్నీ రద్దు చేశారు. నోటి దాకా వచ్చిన కూడును తీసేశారు. టీడీపీ వాళ్లు ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలాయి" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అన్యాయంగా ఇళ్ల పట్టాలను రద్దు చేస్తోందని సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వైఎస్ జగన్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వైఎస్ జగన్ స్పందిస్తూ.. "మన హయాంలో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం.

# సుపరిపాలన దిశగా అడుగులు



అమరావతి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): గత దుర్భరపాలన, దుష్పరిపాలన నుంచి బాధ్యతాయుతమైన సుపరిపాలన వైపుగా రాష్ట్రాన్ని నడిపించడంలో గత ఎనిమిది నెలల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోందని, ఐటీ నుంచి కృత్రిమ మేధ వరకు టెక్నాలజీ వినియోగంలో కొత్త పుంతలు తొక్కుతోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగమవుతూ 'పీపుల్ ఫస్ట్' విధానంతో స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రం తయారుచేసుకుని, సమగ్ర రోడ్‌మ్యాపను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. దీనికోసం పది మార్గదర్శక సూత్రాలను రూపొందించుకుని పని చేస్తోందన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి, రూ.9,371కోట్ల అప్పులు తీర్చామని తెలిపారు. నీటి పారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల విలువైన బిల్లులు క్లియర్ చేశామన్నారు. తద్వారా రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు తిరిగి పుంజుకోవడానికీ బ్రాండ్ ఏపీపై విశ్వాసం పునరుద్ధరణకూ వీలు ఏర్పడిందని గవర్నర్ తెలిపారు. పోలవరం నీటి పారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టు తిరిగి పట్టాలెక్కాయనీ, విశాఖ ఉక్కు కర్మాగారానికి పునరుజ్జీవం, కొత్త రైల్వే జోన్ వంటి ఎన్నికలను నెరవేర్చామని పేర్కొన్నారు. సుస్థిర వృద్ధి, శ్రేయస్సుకు దోహదపడే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా ఏపీ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది వేశామన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇస్తుండటం గర్వంగా ఉన్నదని చెప్పారు. భారీ పెట్టుబడుల కోసం గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీ, టాటా పవర్, గ్రీన్‌కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ వంటి అనేక అంతర్జాతీయ దిగ్గజాలను ఆకర్షిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారని, నాలుగు లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమైందన్నారు. ఏ సమాజమైనా సుభిక్షంగా ఉండాలంటే సంక్షేమం, అభివృద్ధి కలిసికట్టుగా సాగాలనీ, అవి ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని వ్యాఖ్యానించారు. స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా సాధికారత సాధించడంలో ముఖ్యమంత్రి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. "ఎవరికైనా చేపను ఇస్తే అది అతని ఆకలిని ఒక్క రోజు మాత్రమే తీర్చగలదు. అదేగనుక మనిషికి చేపలు పట్టడం నేర్పితే జీవితాంతం తిండి లభిస్తుందనే సూక్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు అనుసరిస్తున్నారు." అని గవర్నర్ తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "మెగా పోర్టులు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, మల్టీమోడల్ రవాణా కేంద్రాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. అవి మన రాష్ట్రాన్ని ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించే కొత్త వాణిజ్య కారిడార్లను ఏర్పాటు చేస్తాయి. గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిన రహదారుల స్థితిని మార్చడానికి ప్రారంభించిన 'మిషన్ పాట్‌హోల్ ఫ్రీ ఆంధ్రా' కార్యక్రమం అద్భుతమైన పురోగతి సాధించింది. 20,059 కిమీలకు గాను మూడునెలల్లోనే 17,605 కిమీ పరిధిలో పనులు పూర్తిచేశాం. జిల్లా ప్రధాన కేంద్రం నుంచి మండల కేంద్రం వరకు, ఆనుకుని ఉన్న మండల కేంద్రాల మధ్య డబుల్-లేన్ కనెక్టివిటీని ప్రభుత్వం చేపడుతోంది.

# కుంభమేళాపై లాలూవి అసభ్యకరమైన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లో తాను సీఎంగా ఉన్న సమయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయని, నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖాగుప్తా ఆ ఫొటోల్ని తొలగించి వాటి స్థానంలో రాష్ట్రపతి, ప్రధాని ఫొటోలు పెట్టారని పేర్కొన్నారు. ఇదే అంశంపై అతిషీ మర్లేనా మీడియాతో మాట్లాడారు. బీజేపీ దళిత వ్యతిరేకి. తాజాగా,ఘటనతో ఆధారాలతో సహా భయట పడింది. తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాల్లో భగత్ సింగ్,అంబేద్కర్ ఫొటోలు పెట్టేలా ఆదేశాలు జారీ చేశారు. అధికారంలోకి వచ్చిన బీజేపీ యాంటీ దళిత్ ఎజెండాతో ముందుకు సాగుతుంది. అంబేద్కర్,భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని విమర్శలు గుప్పించారు.

ఆ ఆరోపణల్ని సీఎం రేఖాగుప్తా స్పందించారు. తన కార్యాలయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయంటూ ఆప్ చేస్తున్న ఆరోపణల్ని ఖండించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నాడు పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ నివేదికలను సభలో ప్రవేశపెడతామని ఆదివారం సీఎం రేఖాగుప్తా ప్రకటించారు. ఆ ప్రకటనకు ఆప్ భయపడిందని, ప్రజల్ని మభ్య పెట్టేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. మీరెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా.. కాగ్ నివేదికపై అసెంబ్లీలో చర్చ జరిగి తీరుతుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వ అధిపతి ఫొటో పెట్టకూడదా? దేశ రాష్ట్రపతి ఫొటో పెట్టకూడదా? జాతిపిత గాంధీజీ ఫొటో పెట్టకూడదా? భగత్ సింగ్, అంబేద్కర్ మన మార్గదర్శకులు. అందుకే ఢిల్లీ ముఖ్యమంత్రిగా, ప్రభుత్వ అధిపతిగా, మేం వారి ఫొటోలు పెట్టేందుకు స్థలం కేటాయించాం. ఆప్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం నా పని కాదు.నేను ప్రజలకు జవాబుదారీగా ఉంటానని స్పష్టం చేశారు.



# మళ్లీ కూలింది!

(మొదటిపేజీ తరువాయి)

3500 లీటర్ల చొప్పున నీరు ఉబికి వస్తుండటంతో నిల్వ పేరుకుపోతోంది. 13 కిలోమీటర్ల లోపలి నుంచి దాదాపు ఐదు దశలుగా డీ వాటరింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. సోమవారం మరో 100 హెచ్‌పీ మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్‌లోని సహాయక చర్యల్లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని ఈ రెస్క్యూ ఆపరేషన్ కోసం రప్పించారు. అయితే శనివారం రాత్రే రెస్క్యూ ఆపరేషన్ పనులు ప్రారంభమైనా.. ఇప్పటివరకు యాక్షన్ ప్లాన్ కొలిక్కి వచ్చినట్లు కనిపించడంలేదు. లోపల ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహన రాకుండా చర్యలు చేపడితే మళ్లీ టన్నెల్ కూలిపోయే ప్రమాదం ఉందని ఎన్డీఆర్ఎఫ్ బలగాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే పక్కాగా ప్రణాళికలు చేసుకొని సహాయక చర్యల్లో వేగం పెంచే యోచనలో ఉన్నాయి. పూర్తిస్థాయి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టేందుకు సహాయక బృందాలు సోమవారం మధ్యాహ్నం 3.40 గంటలకు పూర్తి ప్రణాళికతో టన్నెల్ లోపలికి వెళ్లాయి. ఉదయం కొంతమంది, మధ్యాహ్నం మరికొంత మంది చొప్పున దాదాపు 35 మంది కార్మికులు లోపల గ్యాస్ కట్టర్లతో ఐరన్ షీట్లు, పైపులు, చువ్వలను తొలగిస్తున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రత్యేకంగా తయారుచేసిన వ్యాగన్ ట్రాలీలో ప్రొక్లెయిన్‌ను లోపలికి పంపించారు. సొరంగంలో టీబీఎం పనిచేస్తున్నప్పుడు వచ్చే మట్టి, రాళ్లను బయటకు తరలించేందుకు టన్నెల్ పొడవునా కన్వేయర్ బెల్టు ఉంది. అయితే రెండుసార్లు సొరంగంలో మట్టి దిబ్బలు కూలడంతో 2 కి.మీ. మేర కన్వేయర్ బెల్టు పూర్తిగా దెబ్బతిన్నది. అయినా.. ప్రస్తుతం అక్కడ పేరుకుపోయిన మట్టి, రాళ్లు, బురద, ఇనుప చువ్వలు, ఐరన్‌షీట్లు, పైపులను బయటకు తరలించడానికి ఉన్న ఏకైక మార్గం కన్వేయర్ బెల్టు మాత్రమే. ట్రెయిన్ కూడా 12 కి.మీ. వద్దకే వెళుతోంది. అక్కడి నుంచి బురద పేరుకుపోయింది. ప్రొక్లెయినర్ వెళ్లినా బురద క్లియర్ కాకుండా పనులు చేపట్టే అవకాశం లేదని ఎన్డీఆర్ఎఫ్ నిపుణులు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి నుంచి మట్టి, రాళ్లు, బురద తొలగింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. కానీ, కచ్చితంగా కన్వేయర్ బెల్టు పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని తెలుస్తోం ది. కాగా, చిన్న చిన్న సందుల్లో కూడా దూరిపోయి ఎలుకల్లాగా రెస్క్యూ ఆపరేషన్లు చేయగలిగి, ఉత్తరాఖండ్ ప్రమాదంలో విజయవంతంగా ప్రాణాలు కాపాడటంలో సహాయపడిన ర్యాట్ హోల్ మైనర్స్‌ను ఎన్డీఆర్ఎఫ్ రంగంలోకి దింపింది. అయితే ఇందుకోసం కూడా మట్టి దిబ్బల మధ్య గ్యాప్‌లను గుర్తించాల్సి ఉంది. దాదాపు ఉన్నచోటు నుంచి 100%-%150 మీటర్ల వరకు గ్యాప్‌లను గుర్తించి 360 డిగ్రీల వ్యూతో అటువైపు గ్యాప్‌ల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈ విధానం ఉపయోగపడనుంది. ఉత్తరాఖండ్ విజయవంతంకావడంతో పిలిపించారు.

# బీఆర్ఎస్ స్కాంలను సీబీఐకిచ్చే దమ్ముందా?

హైదరాబాద్,: సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ- రేస్, గొర్రెల స్కాం, కాళేశ్వరం, కేటీఆర్ బామ్మర్ది పార్టీలో డ్రగ్స్ దొరికిన కేసులను సీబీఐకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కుంభకోణాలపై సీబీఐ విచారణ జరపాలని కోరుతూ లేఖ రాస్తే.. ఆయా కేసుల్లో దోషులెవరైనా అరెస్ట్ చేసి జైల్లో వేయించే బాధ్యత కేంద్రం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కోరకుండా, న్యాయస్థానాల ఆదేశాలు లేకుండా.. సొంతంగా విచారణ జరిపే అధికారం సీబీఐకి లేదని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసీ.. సీఎం స్థాయి వ్యక్తి కేంద్రంపై బురద జల్లడం ఆయన దివాలాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేస్, గొర్రెల స్కాంలపై రేవంత్ వ్యాఖ్యలు చూస్తే... ముఖ్యమంత్రిగా ఆయనే ఉన్నారా? లేక మేమున్నామా? అనే సందేహం వస్తోంది. అధికారాన్ని చేతిలో పెట్టుకుని ఎందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిందిస్తుంటే నవ్వొస్తుంది. ట్యాపింగ్ కేసులో నిందితులైన ప్రభాకర్‌రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోతే... కేసీఆర్, కేటీఆర్, హరీశ్ సహా సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? అన్ని ఆధారాలున్నాయని చెబుతూ రాధాకిషన్‌రావు సహా కొందరు అధికారులను అరెస్ట్ చేసి 10నెలలు జైల్లో ఉంచిన మీరు.. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు? పైకి తిడుతున్నట్లుగా నటిస్తూ కేసీఆర్ కుటుంబంతో చీకటి ఒప్పందాలు చేసుకున్నది మీరు కాదా? ఒకవైపు మీరు విచారణ చేస్తూ.. మమ్మల్ని అరెస్టు చేయమంటారా?" అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోతారని రేవంత్‌కు భయం పట్టుకుందని సంజయ్ అన్నారు.

# 'సూటిగా కేసీఆర్‌ను అడుగుతున్నా మీ ఓట్లెవ్వరికని..?'

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. "కేసీఆర్ ఢిల్లీకి వచ్చి చీకట్లో మీ కాళ్లు పట్టుకున్నందునేం వారిని అమెరికా నుంచి రప్పించడంలేదు" అని సీఎం ఆరోపించారు. బండి సంజయ్ ఇప్పటికైనా ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును తెచ్చి తమకు అప్పగించాలన్నారు. ఈ కేసులో జైలుకు పంపించిన రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావుకు పది నెలల తర్వాతే బెయిల్ వచ్చిందని గుర్తు చేశారు. హరీశ్‌రావు కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో ఫైళ్లన్నీ తీసుకెళ్లిన ఈడీ అధికారులు.. కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఢిల్లీ వెళ్లని బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ ఇప్పుడెందుకు వెళ్తున్నారో, కేంద్ర మంత్రులను ఎందుకు కలుస్తున్నారో అర్థం కావడంలేదా? కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన కేటీఆర్ రాష్ట్రానికి చిల్లిగవ్వయినా తెచ్చారా? తెలంగాణకు నిధులు కావాలంటే మాతో కలిసి రావాలి కదా! మీరిద్దరూ చీకట్లో కలిసేది ఎందుకు? బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చీకట్లో ఒప్పందాలు చేసుకునేందుకే కలుస్తున్నారు" అని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రానికి నిధుల కోసం తాము రోజూ పోరాడుతున్నామని, నిధులెలా తేవాలో తమకు తెలుసన్నారు.

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం..**

తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, కుట్రలు, కుతంత్రాలు చేసి బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. కేసీఆర్ ఫామ్‌హౌసలో కూర్చొని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను నిలపలేదని, మరి పట్టభద్రులైన కేసీఆర్, కేటీఆర్, కవిత ఎవరికి ఓటేస్తారని ప్రశ్నించారు. పైగా అభ్యర్థిని నిలబెట్టని పార్టీ.. ఎవరికి ఓటు వేయాలో ఎలా చెబుతుందని నిలదీశారు. పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు. పోటీ ఎందుకు చేయడంలేదని, పోటీ చేయని పార్టీకి రాజకీయ పార్టీ అని చెప్పుకొనే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 8 సీట్లలో డిపాజిట్లు కోల్పోతే, అవే సీట్లలో బీజేపీ ఎలా గెలిచిందో ప్రజలకు అర్థం కాదా? అని అన్నారు. పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. పదేళ్లలో వారేం చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయని, దీంతో ఎన్నికల కోడ్ కారణంగా తమకు 8 నుంచి 9 నెలలు మాత్రమే పరిపాలన చేసే అవకాశం వచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగుల సమస్య పరిష్కారం కాలేదని, తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన పట్టభద్రులకే ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఉద్యోగాల భర్తీ చేపట్టినట్టు పేర్కొన్నారు. 10 నెలల కాలంలోనే 55,163 ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. కొత్తగా 17వేల మంది టీచర్లను నియమించామని, 35 వేల మందికి పదోన్నతులు కల్పించామని, 22 వేల మందిని బదిలీ చేశామన్నారు. భార్యాభర్తలు ఒకేచోట పనిచేసే అవకాశం కల్పించామన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు.. ప్రతి నెలా రూ.6500కోట్లు వాయిదాలుగా చెల్లిస్తున్నామని తెలిపారు. "బీసీ కులగణనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆకాశమంత ఎగిరి దూకుతున్నాడు. తామే బడా బీసీలమని బండి సంజయ్, మోదీ చెబుతున్నారు. అయితే దేశంలో 2021లో బీజేపీ ప్రభుత్వం జనగణన ఎందుకు చేపట్టలేదు?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. వందేళ్లలో బీసీ కులగణన చేయలేదని, తమ ప్రభుత్వ హయాంలో నెలరోజుల్లోనే చేపట్టి ప్రజల ముందు లెక్కలు పెట్టామని అన్నారు. ప్రభుత్వం కులగణన చేపడితే బీజేపీ నేతలు మాత్రం కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కేంద్రం జనగణనతోపాటే కులగణన చేసి.. తాము చేసిన కులగణన లెక్కలు తప్పని తేలిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు.మైనారిటీలను బీసీల్లో ఎలా కలుపుతారని బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారని, కానీ.. 1960 నుంచే మైనారిటీలు బీసీ రిజర్వేషన్లు పొందుతున్నారని సీఎం తెలిపారు. గుజరాత్‌లో 29 ముస్లిం కులాలు బీసీ రిజర్వేషన్లను అనుభవిస్తున్నాయని, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్‌లోనూ ముస్లింలు బీసీ రిజర్వేషన్ పొందుతున్నారని పేర్కొన్నారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 25-2-2025



# ఎండుతున్న పొలాలకు భరోసా కల్పించేది ఎవరు...??

రైతు భరోసా అంటే ఇదేనా....

ఓట్ల కోసం కన్నీళ్ల పర్యంతం..

రైతు కన్నీళ్లు నీకు అక్కర్లేదా....

కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తా...

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్...





**చొప్పదండి, అస్త్రం ఫిబ్రవరి 24:** ఒకవైపు పంటలు ఎండుతూ రైతు కన్నీరు పెడుతున్న వేల ప్రభుత్వ యంత్రాంగానికి పట్టిం లేనట్టుగా వ్యవహరించడంపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామడుగు మండలం కోరటపల్లి గ్రామ శివారులోని ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకొచ్చిన నాయకులు ఆనాడు ఓట్ల కోసం శోక సముద్రంలో మునిగి తేలి ఈసారి నేను గెలవకపోతే నా చావునే చూస్తారన్న మేడిపల్లి సత్యం ఇప్పుడు రైతు కన్నీరు పెడుతుంటే నీ ముసలి కన్నీరు ఎవరికి ఆనందం కలిగిస్తుందో ఒక్కసారి గమనించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని సుంకే రవిశంకర్ ఎద్దేవా చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఎప్పటికీ చేయటం జరుగుతుందని సూచించారు. రైతు వేదన ఒక అరణ్య రోదనగా మారిందని ఈరోజు ఎండిన పంట పొలాలను చూస్తుంటే నా గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఏ గ్రామంలో అయినా రైతు పంటలను పరిశీలించిన దాఖలు ఉందా అంటూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు సూటిగా ప్రశ్న గుప్పించారు. మా ప్రభుత్వంలో ఒక్క ఎకరా కూడా పంట ఎండిపోకుండా పూర్తి స్థాయిలో నీటి సామర్థ్యాన్ని అందించామని ఈరోజు రామడుగు వాగును చూస్తే ఎడారిలా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఇదే సమయానికి ఇదే వాగులో పుష్కలమైన నీరుతో గలగల పారిందని ఇప్పుడు మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతుల పంటలు పూర్తిగా ఎండిపోయాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై వదిలిపెట్టే ప్రసక్తే లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పంట నష్ట పోయిన ప్రతి రైతన్నకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టే దాకా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఏదేమైనప్పటికిని ఏ గ్రామానికి వెళ్లిన పంటలు పంటలు ఎండుతున్నాయి నీరందించండి మహాప్రభువు అంటూ రైతులు కన్నీరు పెడుతున్నారు అని అన్నారు.



## యువకున్ని ఢీ కొట్టిన కారు

### యువకుడు మృతి....

**చొప్పదండి, అస్త్రం ఫిబ్రవరి 24,:** చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన ఒడ్నాల రమేష్ (28) అనే యువకుడు తేది: 23-02-2025 రోజున రాత్రి సమయంలో పట్టణంలోని ఉడిపి హొటల్లో పని ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి ఉడిపి హొటల్ ముందు నిల్చోని ఉండగా గుర్తు తెలియని కారు ఢీ కొనడంతో ఒడ్నాల రమేష్ తలకు రక్తగాయమై అక్కడిక్కడే మృతి చెందాడు. ఇట్టి విషయన్ని స్థానికులు మృతుని బాబాయికి ఫోన్ చేసి చెప్పగా, సంఘటన ప్రాంతానికి చేరుకొని, మృతదేహాన్ని అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చ్యురి లో భద్రపరిచామని, మృతుని బాబాయి ఇరుకుల్ల శంకరయ్య పిర్యాదు మేరకు గుర్తు తెలియని కారు డ్రైవర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలియజేసారు.

## మహిళ కాంగ్రెస్.....

## లక్షకు పైగా సభ్యత్వాలు...

### మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ లో కరీంనగర్ జిల్లాను దేశంలో 10వ స్థానం....



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 24:** హైదరాబాద్ గాంధీ భవన్ లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సమీక్ష సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా హాజరై మాట్లాడుతు న్యారీ న్యాయ్ సమ్మేళన్ లో భాగంగా ఇండియా లో ఒక లక్ష మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ చేపించి తెలంగాణ ను మొదటి స్థానంలో నిలబెట్టినందుకు జిల్లా అధ్యక్షులను అభినందించారు. అదేవిధంగా మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ లో కరీంనగర్ జిల్లాను దేశంలో 10వ స్థానంలో నిలిపినందులకు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ రద్దు చెయ్యొద్దు ప్రైవేటు ఏజెన్సీలకు అప్పచెప్పొద్దు

### సియంకు పోస్టుకార్డులు రాసిన మున్సిపల్ కార్మికులు

### ఆప్కాస్ రద్దు చెయ్యకపోతే ఉద్యమం తప్పదు సిఐటియు



**పొదిలి అస్త్రం ప్రతినిధి :** ఆప్కాస్ ను రద్దు చేసి ప్రైవేట్ ఏజన్సిలకు అప్పచెప్పవ ద్దని సిఐటియు నాయకులు యం రమేష్ ప్రభుత్వాన్ని కొరారు. ఈసందర్బంగా వినూత్నంగా సీఎం చంద్రబాబు నాయుడు పొదిలి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పోస్ట్ కార్డు ఉత్తరాలు రాశారు. ఈ పోస్ట్ కార్డు కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం. రమేష్ మాట్లాడుతూ ఆప్కాస్ వల్ల గత నాలుగు సంవత్సరాలు మున్సిపల్ కార్మికులు ఊపిరి పీల్చుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం. ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే మెరుగైన వేతనం ఇస్తాననిచెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను ప్రైవేటు ఏజెన్సీల ద్వారానరకంలోకి.. పంపటానికి సిద్ధమవుతున్నారన్నారు. అందుకని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచించి శాశ్వతమైన పనిలో ప్రైవేటు వ్యక్తులు ఉండకుండాపర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పొదిలి నగర పంచాయితీ కార్యదర్శి బి. కోటేశ్వరావు మాట్లాడుతూ గత 17 రోజులు సమ్మెకాల జీతాలురాక మున్సిపల్ కార్మికుల అనేక ఇబ్బందులు పడుతుంటే కార్మికులపై ఈ పిడుగు లాంటి వార్తనుజీర్ణించుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి. సుబ్బయ్య, కెవి నరసింహం, వి. నాగేశ్వరావు, పి. నాగేంద్రం, బి. కోటేశ్వరమ్మ లు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో లక్ష తులసి పూజ





**కందుకూరు, అస్త్రం ప్రతినిధి :** కందుకూరు పెద్ద బజారులో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీరామచంద్రాచార్యులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, ఎంతో వైభవంగా, కన్నుల పండుగ శ్రీ సీతా సమేత కోదండ రామునికి లక్ష తులసి పూజ నిర్వహించారు. మహిళా భక్తులు రామనామ మాలపిస్తూ తులసీ దళాలను స్వామివారికి అందజేశారు. మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం, భక్తి పాటలు ఆలపించారు. ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మార్మోగింది. స్వామివారిని తులసి దళాలతో కన్నుల పండుగ అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు రామచంద్రాచార్యులు మాట్లాడుతూ విష్ణుమూర్తికి ఎంతో ప్రీతిపాత్రమైన తులసీ దళాలతో స్వామివారికి పూజించటం వలన శ్రీ కోదండ రాముని ఆశీస్సులు కందుకూరు ఆర్యవైశ్యులకు, కందుకూరు నగర ప్రజలకు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## పోలిచెర్ల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న దద్దాల

### దద్దాలను గుర్రంమీద ఊరేగించిన వరుడి కుటుంబ సభ్యులు



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** సియస్ పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన పోలిచెర్ల నాయబ్ రసూల్ గౌస్ బి ద్వితీయ కుమారుడు పోలిచెర్ల ఖాజా హాసీన్ వివాహ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈవివాహ వేడుకలకు కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని వరుడుని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వరుడి కుటుంబ సభ్యులు ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘనంగా స్వాగతం పలికి గుర్రం మీద ఊరేగించిదుశ్శాలువ,పూలదండతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,గ్రామ సర్పంచ్ సన్నపురెడ్డి ప్రకాష్ రెడ్డి,నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్,ఎస్సీ నాయకులు కటికలవెంకటరత్నం,సర్పంచ్ బొట్ల చిరంజీవి,ఎంపీటీసీ షేక్ అబ్దుల్,షైక్ మహమ్మద్ హుస్సేన్,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను,మేడిబోయిన రమణయ్య,బీరం చిన్న పుల్లారెడ్డి,మునగాల ఈశ్వరయ్య,పులిమి ఆదినారాయణ,కేతనబోయిన శ్రీనివాసులు,సంగటి భాస్కర్,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,ఈర్ల శ్రీను,కంటూ కేశవ,మోటు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు

### వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### ఎస్సై హనుక్

**పొన్నలూరు : అస్త్రం ప్రతినిధి :** మైనర్లకు ద్విచక్ర వాహనాలు నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ అనుక్ అన్నారు. సోమవారంపొన్నలూరు మండల కేంద్రంలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని, హెల్మెట్ లేని వారికి ఎస్ ఐ హనుక్ హెచ్చరించారు. మైనర్లు ఎవరైతే వాహనాలు నడుపుతున్నారో వారి తల్లిదండ్రులను పిలిపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం పరిధిలో ఎవరైనా సరే మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అంతేకాకుండా వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన వాహనదారులకు సూచించారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం వలన కొంతమేరకు ప్రమాదాలను నివారించవచ్చని అంతేకాకుండా కారు నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవర్ సీటు బెల్టు ధరించి కారు నడపాలని ఆయన డ్రైవర్లకు తెలియజేశారు. హెల్మెట్, సరైన పత్రాలు లేని మైనర్లు వాహనాలు నడిపిన వారికి 20 మందికి చలానా వేయడం జరిగిందని ఎస్సై హనుక్ తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
మన్యం | శ్రీకాకుళం
విజయనగరం
మంగళవారం 25-2-2025



## అంగరంగ వైభవంగా శ్రీ నారాయణస్వామి గ్రామోత్సవం

### గ్రామోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

**చంద్రశేఖరపురం: అస్త్రం న్యూస్ :** మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో అశ్వవాహనంపై స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమంను శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి శ్రీ నారాయణ స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యుత్ దీప కాంతుల నడుమ కనుల పండుగగా శేష వాహనంపై కొలువు దీర్చారు అనంతరం కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలోని పురవీధులలో బాగా భజంత్రీలు నడుమ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. పూజ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పురవీధుల్లో నీటితో స్వామివారికి వారు పోసి అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ముడియాల నారాయణరెడ్డి, కె శేషారెడ్డి, బైసాని మధుసూదన్ కండక్టర్, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఆలయ అధికారి

### భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు





**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ :** మండలంలోని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రం శైవ క్షేత్రమైన భైరవకోన లో మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లను ఈవో డి. వంశీకృష్ణారెడ్డి , ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు సోమవారం పరిశీలించారు. మహాశివరాత్రి పర్వదినం నాడు భైరవకోనకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జలపాతం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిడ్డమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా అన్నదానాలు నిర్వహించే ప్రదేశాలు క్యూ లైన్ లు త్రాగునీటి సౌకర్యం వాహనాల పార్కింగ్, పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలను భైరవకోన పరిధిలోని పనులను పరిశీలించారు. భక్తులకి అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా చూసుకోవాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు కొండ కింద భాగం నుండి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి ఏర్పాట్లు గురించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వంశీకృష్ణారెడ్డి, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గుంటి మడుగు వెంకట రామరాజు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఎమ్ ఆర్ శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది, అధికారులు, అర్చక బృందం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భద్రత ఏర్పాట్లు పరిశీలించిన డి.ఎస్.పి

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :-** మహాశివరాత్రి సందర్భంగా కొవ్వూరు గోష్పద క్షేత్రంలో పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు కొవ్వూరు డిఎస్పీ దేవకుమార్ తెలిపారు. సోమవారం పట్టణ సీఐ విశ్వం ఎస్సై జగన్మోహన్ తో కలిసి ఘాట్లను పరిశీలించి పలు సూసనలు చేసారు. భక్తుల భద్రత దృష్ట్యా ఇరిగేషన్ శాఖ ఏర్పాటు చేసిన నాణ్యత లేని బారికేడ్లపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ భక్తుల రద్దీ దృష్ట్యా రెండు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. భక్తుల ఇబ్బంది లేకుండా పట్టణం లో ట్రాఫిక్ మళ్లించామన్నారు. ఏలూరు వైపునుంచి వచ్చే వాహనాలు ఏసీఆర్ లాడ్జ్ నుంచి మినీ బైపాస్, రైల్వే స్టేషన్ మీదుగా కాటన్ విగ్రహం వద్ద అదే రోడ్డు కమ్ రైల్ వంతే న పై నుంచి వచ్చే వాహనాలు కాటన్ విగ్రహం నుంచి రైల్వే స్టేషన్ మీదుగా ఏసీఅర్ లాడ్జ మీదుగా వాహనాలు వెళ్లాలన్నారు. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఆంధ్రాసుగర్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న కాళీ స్థలంలో పార్క్ చేసుకోవాలి సూచించారు . భక్తులు అనుమతించిన ఘాట్లలో స్నానాలు చేయాలన్నారు. పట్టణ సీఐ విశ్వం మాట్లాడుతూ ఘాట్లలో ప్రమాదాల నివారణకు 10 బొట్లు, 20 మంది గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. ముఖ్యంగా



స్నానాలకు వచ్చే భక్తులు విలువైన ఆభరణాలను ధరించ వద్దని సూచించారు. ఎస్సై జగన్మోహన్ శివాలయం సందర్శించి ప్రధాన అర్చకులతో భక్తులకు విఐపిల కు దర్శనం ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

## మహాశివరాత్రికి స్పెషల్ బస్సులు



**కొవ్వూరు పట్టణం అస్త్రం ప్రతినిధి :** మహాశివ రాత్రి సందర్భంగా కొవ్వూరు ఆర్టీసీ డిపో నుంచి పట్టిసీమ జాతరకు కు 25 ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు కొవ్వూరు ఆర్టీసీ మేనేజర్ వైవివిఎన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మొత్తం 25 స్పెషల్ బస్సులు నడపబడుచున్నవని ఈ బస్సులు 26-2-2025 బుధవారం తెల్లవారుజాము 2:00 గంటల నుండి 27-2-2025 తెల్లవారే వరకు 10 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని పట్టిసీమ కు రాజమండ్రి నుంచి 60 రూపాయలు, కొవ్వూరు నుంచి 50 రూపాయలు టికెట్ ధర నిర్ణయించామన్నారు. గత ఏడాది సుమారు పన్నెండు వేలమంది భక్తులు ప్రయాణించారని, ఈ ఏడాది ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. రాజమహేంద్రవరం, కోటిపల్లి బస్టాండ్, కొవ్వూరు గోపాద క్షేత్రం, కొవ్వూరు బస్టాండ్,గూటాల మరియు పట్టిసీమ వంటి ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్స్ వద్ద మనిటరింగ్ చేయడానికి ఆర్టీసీ మెకానిక్స్ మరియు సిబ్బంది అందుబాటులో ఉంటారు. భక్తుల రద్దీని బట్టి బస్సులు పెంచే అవకాశం కలదు భక్తులు ఈ యొక్క సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

## 48 గంటలు మద్యం షాపులు బంద్




**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఈ నెల 27 న ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుందని,ఈ నేపథ్యంలో కొవ్వూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అన్ని మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేస్తున్నట్టు కొవ్వూరు ఎక్సైజ్ సీఐ జి. సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమయంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# శివరాత్రి భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధ:** మహాశివరాత్రి పర్వదినాన సందర్భంగా గోష్పద క్షేత్రానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని గోష్పద క్షేత్రం లోని స్నాన ఘట్టాలు ఆలయాలను ఎస్పీ నరసింహ కిషోర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోష్పద క్షేత్రంలో శివరాత్రి పర్వదినాన భక్తులు గోదావరి నది స్నానమాచరించేందుకు విశేషంగా చేరుకుంటారని భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా తగిన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ను దారి మళ్ళించడంతోపాటు గోష్పద క్షేత్రంలో వాహనాల రాకపోకలు నిలిపివేయడం జరిగిందని వాహనదారులు ఆంధ్ర సుగర్స్ ఫ్యాక్టరీ సమీపంలో ఖాళీ స్థలం నందు వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు భక్తులు పోలీస్ సిబ్బందితో సహకరించి శివరాత్రి పర్వదినాన పరమేశ్వర ఆశీస్సులు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం,సబ్ ఇన్స్పెక్టర్ వై జగన్మోహన్రావు, ఇరిగేషన్ జేఈ మణికంఠ పాల్గొన్నారు.





## పేరాబత్తులను గెలిపించాలని విస్తృత ప్రచారం

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** కూటమి బలపరిచిన ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం చేకూర్చాలని కోరుతూ కొవ్వూరు శాసనసభ్యులు ముప్పుడి వెంకటేశ్వరరావు సోమవారం కూటమి నాయకులతో కొవ్వూరు పట్టణంలో బ్రిడ్జి పేటలో పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రం అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖరానికి వేసి విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్, ఎమ్మెల్సీ పరిశీలకులు కోట్ని బాలాజీ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వట్టికుటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, వేమగిరి వెంకట్రావు, పెనమాక జయరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలకు తల్లిదండ్రులే ఆది గురువులు

### ప్రముఖ మనస్తత్వవేత్త ఉదయ్ కుమార్ అలజంగి







**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** పిల్లలకు తల్లి తండ్రులే ఆది గురువులని మనస్తత్వ వేత్త ఉదయ్ కుమార్ అలజంగి అన్నారు.పిల్లలు పట్ల తల్లితండ్రులు ఏవిధంగా వ్యవహరించాలి, పిల్లలు ఏవిధంగా ఉండాలన్న విషయాలపై సోమవారం స్థానిక కైరళీ ఇంగ్లీషుమీడియం పాఠశాల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సీరియల్, సెల్ ఫోన్లకు సమయాన్ని కేటాయించే తల్లితండ్రులు వాటికి దూరంగా ఉండి పిల్లల మానసిక పరిస్థితులకు అనుగుణంగా మెలగాలన్నారు. ఆత్మస్థైర్యంతో ఏదైనా సాధించగలం అన్న మనోధైర్యం కావాలన్నారు. పిల్లలను తల్లితండ్రులు ఇతరుల సమక్షంలో అవహేళన చేయకుండా పిల్లలు తెలియక చేసే తప్పులను వారికి అర్ధమయ్యే విధంగా బోధపర్చాలన్నారు. ఏదైనా సాదించాలన్న లక్ష్యంపై ఇష్టపడి పని చేయాలన్నారు. విద్యార్ధులతో మాట్లాడించి వారి భవిష్యత్ ప్రణాళిక గూర్చి వారిచే చెప్పించారు. ప్రేరణాత్మక వక్త చంద్రశేఖరు విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కైరళీ ప్రిన్సిపాల్ ఎం.కె.దినేష్, విద్యారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8

# తెలంగాణ

మంగళవారం 25-2-2025



## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య.

**అస్త్రం ప్రతినిధి :**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కౌలు రైతు జెల్లా దేవయ్య (51)అనే రైతు.అప్పుల బాధతో ఇవ్వాలా ఉదయం పొలం వద్ద పురుగు మందు తాగి ఆత్మహత్య..సొంతం 1ఎకరం పొలం ఉండగా పక్కనే ఉన్న 5 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని అందులో వరి పంట సాగు చేస్తున్న దేవయ్య.వరి సాగుకు నీరు అందక ఎండిపోవడం చూసి అప్పుల బాధ ఎలా తీరుతాయని తెలియక మనస్థాపానికి గురి అయిన దేవయ్య.మృతునికి భార్య, కూతురు పద్మ, రేఖ, కొడుకు అజయ్. కౌలు రైతు దేవయ్య చాలా నిరుపేద కుటుంబం ను గ్రామ మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు ఎన్నారై జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ గ్రామస్తులు ప్రభుత్వం ఆదుకోవాలి కోరుతున్నరు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

## రైతాంగానికి యూరియా కొరత లేకుండా పాలకులు..

### అధికారులు,చర్యలు తీసుకోవాలి.

### మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 24):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం, మరో నెల రోజుల్లో రైతాంగానికి వరి పంట చేతికందే సమయంలో యూరియా బస్తాలు అందుబాటు లో లేకపోవడం వల్ల, కొరత ఉండటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు సరిపడా యూరియా బస్తాలు అందిచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది కాబట్టి ఇప్పటికైనా రైతాంగం సమస్యను దృష్టిలో పెట్టుకొని వరి పంట నష్టపోకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తముయ్యి రైతాంగానికి వెన్నుదన్నుగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. యుద్ధ ప్రాతిపదికన సహకార సంఘం సొసైటీల ద్వారా, రైతులకు యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాలని , అలాగే రైతుల నష్టపోకుండా, యూరియా బస్తాలు ఎక్కువ రేటు పై అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని,మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్,ఈ ప్రభుత్వాన్ని కి పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ రఘువర్ధన్ రెడ్డి



**అస్త్రం ప్రతినిధి:**ఇల్లంతకుంట గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇల్లంతకుంట మండలంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తారని కోరారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిది పసుల వెంకటి ,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అనంతగిరి వినయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరేందర్ రెడ్డి, రమేష్, రజనీకాంత్, బాల్రెడ్డి, మచ్చ రాజేశం, రవి, బాబు, బెజ్జంకి శ్రీను సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పారదర్శకంగా నిర్వహించాలి

### ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి





**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:** శాసనమండలి ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్ లకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 28 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని ఆదేశించారు.ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఈ నెల 26వ తేదీన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని ,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని, కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు.పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని తెలిపారు.పోలింగ్ నాడు ఉదయం ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీజ్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండేలా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని, సెక్టర్ అధికారులు ఈ బాధ్యతను తీసుకోవాలన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని , విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. శిక్షణలో పీఓ 40, ఏపీఓలు 40, ఓపీఓలు 88, మైక్రో అబ్జర్వర్స్ 15 మంది పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం మొత్తం ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్,మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని ధ్వంసం చేసిన పంచాయతీ కార్యదర్శి

### రెండుసార్లు పర్మిషన్ ఇచ్చారు ఈరోజు నిర్మాణాన్ని కూల్చారు .. ఓ పార్టీకి వతస్తు పలుకుతున్న అధికారులు





**అస్త్రం ప్రతినిధి:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఇంటి యజమానికి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఇంటి నిర్మాణం చేసుకోవాలని పరిమిషన్ ఇచ్చారు. సోమవారం రోజు ఆ ఇంటి యజమానికి ఎలాంటి సమాచారం లేకుండా తన సిబ్బందితో యుక్తంగా నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని ధ్వంసం చేశారని బాధితురాలు తెలిపింది. బాధితురాలు శ్రీ రామోజీ ప్రేమలత తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సద్దిమద్దుల హనుమాన్ టెంపుల్ ప్రక్కన నూతన ఇల్లును నిర్మించినందుకు గ్రామపంచాయతీలో పర్మిషన్ కు దరఖాస్తు చేసుకుంది. అట్టి దరఖాస్తులు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ నియమ నిబంధన ప్రకారం ఇంటిని నిర్మించుకునేందుకు మూక పంచనామా చేసి హద్దులు చూపించి సెట్ బ్యాక్ తో ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. యజమాని గ్రామపంచాయతీ నిబంధన ప్రకారమే ఇంటి నిర్మిస్తుండగా సోమవారం రోజు ఎలాంటి నోటీసులు లేకుండా ఇంటి బేస్మెంట్ను తన సిబ్బందితో కూల్చివేశారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ను ప్రశ్నించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మీ ఇంటిని కూల్చి వేయడం జరుగుతుందని అడ్డుగా వస్తే జెసిబి ద్వారా మిమ్మల్ని తోసివేయడం జరుగుతుందని నానా బూతులు తిడుతూ పంచాయతీ కార్యదర్శి దౌర్జన్యం చేశాడని బాధితురాలు తెలిపింది. పంచాయతీ కార్యదర్శి తో పాటు బిల్ కలెక్టర్ నరేష్, మరో అధికారి ఓ పార్టీకి వతస్తు పలుకుతూ గ్రామపంచాయతీలో జరిగే సమాచారంతో పాటు గ్రామంలో ఏం చేయాలన్నా ఆ పార్టీ నాయకులు చేరవేస్తూ పనిచేస్తున్నాడని ఇంటి యజమాని తో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సమాచారం అందుకున్న బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ దిలీప్ రావు ఇరువురితో మాట్లాడి మీకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వాలని ఇరువురికి తెలిపాడు.

# ఎస్ఎఫ్ఐ పదవ తరగతి టాలెంట్ టెస్ట్ విజయవంతం





### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**అస్త్రం ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం రోజున 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను యుటిఎఫ్ నాయకులు పాకాల శంకర్ గౌడ్,అంబటి రమేష్ ,మల్లేశం తదితర ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూనే ప్రతి సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు ముఖ్యంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టడానికి రానున్న వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఇట్టి టాలెంట్ టెస్ట్ 100 మార్కులతో ఉంటుందని ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ప్రతిభా పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు జిల్లాలో విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ను జయప్రదం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్ శివ నాయకులు జశ్వంత్ మదన్ రాము ముబారక్ తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8

# తెలంగాణ

మంగళవారం 25-2-2025



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం

నరేందర్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కలిసిన సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్ ప్రచారం

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 24):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామం లో ఈ రోజు చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, పిలుపుమేరకు బోయినపల్లి మండల అనంత పల్లి గ్రామంలో నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా పట్టభద్రుల ఇంటి ఇంటికి తిరిగి పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా జాగిరి వెంకటేష్ గౌడ్, నేరెళ్ల మునేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ రఘువర్ధన్ రెడ్డి



**అస్త్రం ప్రతినిధి:**ఇల్లంతకుంట గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇల్లంతకుంట మండలంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తారని కోరారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిది పసుల వెంకటి ,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అనంతగిరి వినయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరేందర్ రెడ్డి, రమేష్, రజనీకాంత్, బాలైడ్డి, మచ్చ రాజేశం, రవి, బాబు, బెజ్జంకి శ్రీను సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐదోవరోజు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం

**జీ కే వీధి అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు జీ.కే. వీధి మండలం పరిధిలో గల జీ టి డబ్ల్యూ ఎస్ బాలికల పాఠశాలలో జ్ఞాన జ్యోతి 120 రోజుల కార్యక్రమన్నీ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏ. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో 5వ రోజు శిక్షణ కార్యక్రమంలో ఆరు సెక్టార్లకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు శిక్షణ తరగతులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ కు సంబంధించిన అభివృద్ధిలో అలాగే టిఎల్ఎం లు తయారు చేయడం జరిగింది. వాటితో పాటు శారీరిక అభివృద్ధి , మేధాభీవృద్ధి , పూర్వ గణితభివృద్ధి , సామాజిక భావోద్వేగ అభివృద్ధి , బాషభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్. కుమార్ , సత్తిబాబు, డి వలసమ్మ , కే రామలక్ష్మి పాల్గొన్నారు.



## శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం ఆదాయం 1,37,916/-





**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ :** మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానము నకు ఆదివారం ఆదాయం రూ. 1,37,916/- లు వచ్చినట్లు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూజా టిక్కెట్లు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం రూ.39,500/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ. 26,130/- అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ. 31,670/-, ఇతర విరాళముల ద్వారా ఆదాయము రూ.40,616/- అన్నదానమునకు పామూరు వాస్తవ్యులు గాజులపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు హేమేంద్ర రూ.11,001లు ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం...

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కఒక్కరికి 50,000/- రూపాయల జరిమానా.

గంజాయి కేసులో నిందుతులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, పోలీస్ అధికారులను,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్.



**అస్త్రం ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల గంజాయి అక్రమ రవాణా కేసులో నిందుతులు వాడిచెర్ల జాన్ ప్రతాప్ రెడ్డి,గుమ్మడివెల్లి చంద్రశేఖర్ లకు 05 సంవత్సరాల జైలు శిక్ష ,ఒక్కొక్కరికి 50,000/- రూపాయల జరిమానా విధిస్తు సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.కేసు వివరాలు.తూర్పు గోదావరి జిల్లా కి చెందిన వడిచెర్ల జాన్ ప్రతాప్ రెడ్డి మరియు నాంపల్లి కి చెందిన గుమ్మడివెల్లి చంద్రశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు తేదీ:08-06-2020 రోజున వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి ప్రాంతంలో గంజాయి రవాణా చేస్తున్నరన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3.5 కిలో ల గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి,అప్పటి వేములవాడ పట్టణ సీఐ వెంకటేష్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్.ఐరవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్ట్ కానిస్టేబుల్ మహేందర్ మరియు సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లు ఎనిమిది మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున %గూ౦ఎ౦శ్రీ% ,పీపీ వేముల లక్ష్మి ప్రసాద్ వాదించాగా కేసు పూర్వాపరాలు పరిశీలించించిన న్యాయమూర్తి ఇద్దరి నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 50,000/- రూపాయల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పిపి వేముల లక్ష్మి ప్రసాద్, అప్పటి మరియు ప్రస్తుత ఇన్స్పెక్టర్ లు వెంకటేష్, వీరప్రసాద్ లు cms ఎస్.ఐ రవీంద్రనాయుడు,కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## జోరుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారం





**జీ కే వీధి అస్త్రం ప్రతినిధి.** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారం పి ఆర్ టి యు మిత్ర సంఘాల అభ్యర్థి , గాదే శ్రీనివాసుల నాయుడు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు . ఈ నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీ మద్దతు లేకుండా ఒక్క ఉపాధ్యాయుల మద్దతుతో మాత్రమే పోటీ చేయుచున్నారనీ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి తెలిపింది. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల యందు అధిక పనిగంటలు కుదింపు, ఏకీకృత సర్వీసులు అమలు, అర్హత గల ఉపాధ్యాయులకు పదోన్నతులు, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ క్రమబద్ధీకరణ చేస్తామని. రాబోయే డీఎస్సీ లో ప్రస్తుతం ఉన్న సిఆర్టి పోస్టుల మినహాయింపు, గిరిజన ప్రాంతంలో ప్రత్యేక అలవెన్స్ అమలు చేఇస్తామని తెలపటం జరిగింది. కే జి బి వి ఉపాధ్యాయుల ఎన్ టి ఎస్ అమలు చేస్తామని పేర్కొన్నారు.గల్లీ నుండి ఢిల్లీ వరకు సత్సంబంధాలున్నా శ్రీనివాస నాయుడు ని గెలిపించినట్లయితే ఉపాధ్యాయుల గొంతు శాసనమండలిలో వినిపించడమే కాక అనేక జీవోలను తెచ్చిన ఘనుడనీ.పనులు జరిపించే సత్తా గల నాయకుడనీ కావున ఉపాధ్యాయ మిత్రులు ఆలోచించి తమ మొదటి ప్రాధాన్యత ఓటును గాదె శ్రీనివాసులు నాయుడు కి వేయాలని కోరుచు, సోమవారం చింతపల్లి వివిధ పాఠశాలలలో రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఎస్ టి యు జిల్లా అధ్యక్షురాలు గిడ్డి వరలక్ష్మి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యు వి గిరి జిల్లా కౌన్సిలర్స్ కిముడు దామోదరం, కొర్రు మచ్చలింగం, ఎస్ దాస్ రాష్ట్ర నాయకులు జి నాగేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం

మహాశివరాత్రికి భక్తులకు అన్నదానం ఏర్పాట్లు



**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్:** మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో 67వ సప్తా హ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు శ్రీ నారాయణస్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భోజన సదుపాయం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నారాయణ స్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రంలో గత 15 సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలకు వచ్చు వేలాది మంది భక్తులకు మహాశివరాత్రి రోజు ఉదయం 11 గంటల నుండి రాత్రి ఒంటిగంట వరకు దాతల సహకారంతో పదివేల మందికి భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు ఈ సంవత్సరము కూడా మహాశివరాత్రి రోజు అనగా 26వ తేదీ వేలాది మంది వచ్చే భక్తులకు భోజన సదుపాయం కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఈ అన్నదాన సత్రంలో మిగతా రోజుల్లో చుట్టుపక్కల గ్రామాల నుండి పేద కుటుంబాలు వారి పిల్లలకు పెళ్లిళ్లు అలాగే పుట్టినరోజు వేడుకలు, పంక్షన్లకు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు.చవారి రాములు( అధ్యక్షులు ) పాములపాటి మాధవ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి పాములపాటి నరసయ్య, డాక్టర్ కొల్ల రమణయ్య, పాములపాటి వెంకట నరసయ్య, ముప్పాళ్ళ శ్రీనివాసులు, చావా సుబ్బయ్య, పోనుగుపాటి రవికుమార్, కంచర్ల సత్యం, మరిమా వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, మారిమా రామారావు, తిరువీధి జనార్ధన్, గళ్ళ చెన్నయ్య, మాకినేని నరసింహారావు, మాకినేని సాయిరాం, కొప్పోలు సురేష్ చౌదరి, పువ్వాడి రాంబాబు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు వీరి అధ్యక్షతన భక్తులందరూ అన్నదాన సత్రం నకు విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు .



## సందాని అకాలమరణం బాధాకరం: మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ :** కనిగిరి పట్టణానికి చెందిన షేక్ సందాని అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు.సందాని సోమవారం గుండెపోటు తో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. ఎక్కడా కనిపించిన బాబన్న అంటూ నవ్వుతూ ఆప్యాయంగా మాట్లాడేవాడిని గుర్తు చేసుకున్నారు .టీడీపీ లో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేసారని అన్నారు .సందాని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్యార్థిస్తున్నట్లు తెలిపారు.

సామాన్యుడి ఆయుధం

ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8




# అభివృద్ధికి ఆమడ దూరం అక్రమాలకు నిలయం!!!!

**నాడు ఆక్రమణలు తొలగించిన వైసీపీ ఎమ్మెల్యే!!**

**నేడు ఆక్రమణలను పట్టించుకోని కూటమి ఎమ్మెల్యే????**

**ఒకపక్క రోడ్డు విస్తరణకు ఏర్పాట్లు!!**

**మరోపక్క జోరుగా ఆక్రమాలు??**







చోడవరం అస్త్రం ప్రతినిధి : ప్రజా ప్రతినిధులు తమ ప్రాంతాన్ని అభివృద్ధి పరుస్తారని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారు. సదరు నేతలు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచి తమ బాధ్యతలను నెరవేరుస్తారు అనుకుంటే కొన్నిచోట్ల నేతల నిర్లక్ష్యం స్వార్థపరుల స్వార్థం వెరసి గ్రామాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది అనడానికి నిదర్శనాలు ఎన్నో. అనకాపల్లి జిల్లా చోడవరం ప్రస్తుతం అభివృద్ధి దిశలో పరుగులు పెట్టకుండా అక్రమంగా పరంగా దూసుకుపోతుందనక తప్పదు. చోడవరం అభివృద్ధి చూస్తే ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉందనే చందంగా మారి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎక్కడ చూసినా అవినీతి అక్రమణాల్లో ముందంజలో ఉందనక తప్పదు. ప్రభుత్వాలు ఎన్ని మారినా, నేతలిందరు వస్తున్న గ్రామ అభివృద్ధి మాత్రం నల్లేరు పై నడకల కొనసాగుతుందని తప్పదు. ఇటు విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లా కేంద్రాలకు నడిబొడ్డులో ఉన్న చోడవరం ప్రధాన కేంద్రంగా మారడంతో ప్రతి ఒక్కరి దృష్టి ఈ గ్రామం పైనే పడింది. రోడ్డుకు ఇరువైపులా చిన్న చిన్న దుకాణాలు పెట్టడం తర్వాత శాశ్వత భవనాల్లా నిర్మించి సొంతం చేసుకుంటున్నా సంఘటనలు అధికంగానే కనిపిస్తున్నాయి. గతంలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణల వల్ల వాహన చోదకులకు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా తరచూ ట్రాఫిక్ జామ్ అవుతుందని భావించిన గత ప్రభుత్వంలో వైసీపీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు రోడ్డుకు ఇరువైపులా షాపుల్ని తొలగించారు. దీంతో రహదారులు విశాలంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చోటా మోటా నేతల సహకారంతో అక్రమార్కులు పిఎస్ పేట రోడ్డు, గవరవరం రోడ్డు,చీడికాడ రోడ్డు, లక్ష్మీపురం వెంకటేశ్వర స్వామి ఆర్చి దగ్గర్నుండి కోనాం గెస్ట్ హౌస్ వరకు ఆక్రమాలకు పాల్పడుతున్నారు. బిఎస్ఎన్ రోడ్డు శేషు పెట్రోల్ బంక్ నుండి గౌరీపట్నం వంతెన వరకు రోడ్డుకు ఇరువైపులా అక్రమాలు జరుగుతున్నాయి. ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం అధికారులు మౌనముద్ర దాల్చడం తో ఆక్రమార్కులు దర్జాగా రోడ్లను ఆక్రమించి దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా అడిగితే కూటమీ ప్రభుత్వం వచ్చాక మళ్లీ షాపులకుస్థానిక ఎమ్మెల్యే అనుమతులు ఇచ్చినట్టుగా అక్రమార్కులు చెప్పడం గమనార్హం. ప్రభుత్వ స్థలాలు రహదారులు ఆక్రమణలకు గురవుతున్న సంబంధిత ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అధికారులు స్పందించకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుకున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో ఆక్రమణలు జోరుగా జరిగాయని మైక్ లు పట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన నేతలు తమ పాలనలో ఆక్రమణలు జరుగుతున్న నోరు మెదపకపోవడం చూస్తుంటే పలు అనుమానాలు తావిస్తున్నాయి.నర్సీపట్నం ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం నుండి సబ్బవరం వెళ్లే వరకు రోడ్డు 120 అడుగులు చేయాలని ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలని అసెంబ్లీలో చెప్పడం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ఒకపక్క రహదారి విస్తరణకు చర్యలు చేపడుతుంటే మరోపక్క రోడ్డును ఆక్రమించి దుకాణాలు నిర్మిస్తుంటే అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు మౌనం దాల్చడం వెనుక ఆంతర్యం అంత చిక్కడం లేదు. ఈ విషయమై పంచాయతీ ఈవో వద్ద ప్రస్తావించగా ప్రజాప్రతినిధుల నుండి ఒత్తిడి రావడంతో మాట్లాడలేకపోతున్నాం మేమేమి చేయగలం ప్రభుత్వం చెప్పినట్లే మేము నడవాలి అని చెప్పడం గమనార్హం, దీనిపై రెవెన్యూ అధికారుల వద్ద ప్రస్తావించగా ఏ ప్రభుత్వం వచ్చినా వారికి అనుకూలంగా ఉద్యోగులు విధులు నిర్వహించాలి. శృతి మించి నిబంధనలను అమలు చేస్తూ చర్యలు తీసుకుంటే ప్రభుత్వ నేతల ఆగ్రహానికి గురై తాము ఇబ్బందులు పడవలసి వస్తుందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు, (తన పేరు నిరాకరించారు) ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ఆక్రమణ తొలగింపు పై ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



## ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో గల శివాలయంలో ఆలయ ధర్మకర్త గరిమెళ్ళ ఈశ్వరరావు ఆధ్వర్యంలో శివ భక్తులు పాల్గొని సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు కళ్యాణరాటను ప్రతిష్టించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పాటు బుధవారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో పరవాడ మహేష్, బొడ్డు శ్రీనివాస్, పరవాడ రామారావు, ఎర్రవరపు మహాలక్ష్మి, మండల కొండబాబు, రెడ్డి సింహాచలం నాయుడు, వెలుగుల రాము, తో పాటు పలువురు శివ భక్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** అంగన్వాడి పిల్లలకు మెరుగైన విద్యను అందించడం కోసం ప్రతి కార్యకర్త బాధ్యతగా మెలగాలని మండల విద్యాశాఖ అధికారులు బి. పడాల్ దాసు, వి.ఉషారాణి అన్నారు. మండలంలోని కాశీపురం జడ్పీ హైస్కూల్లో అంగన్వాడి కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు సోమవారం నాటికి 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ శిక్షణలో అంగన్వాడి కార్యకర్తలకు శారీరిక, మేధా, బాషా, సామాజిక అభివృద్ధి అంశాలపై జిల్లా రిసోర్స్ పర్సన్స్ కె. సుభాష్ చంద్ర, కె. సుధాకర్ తర్ఫీదునిచ్చారు. 20 ప్లస్ 20 విభాగంలో శిక్షణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలు, అంగన్వాడి కార్యకర్త సమన్వయంతో ఎలా మెలగాలో, మరింత విద్య అభివృద్ధిలో మెలకువలు నేర్చుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఐదు రోజుల వర్క్ షాప్ లో అంగన్వాడి కార్యకర్తలు అక్షరాస్యత అభివృద్ధిపై ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు ఆటలు, పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ డిఆర్పిలు కళ్యాణి,ఆదిలక్ష్మి, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో గిరి గ్రామాలు

**స్పందించని అధికారులు .. విద్యుత్ వెలుగులు లేని సొవ్వ**

**నాచేతిలో ఏమి లేదన్న పంచాయతీ కార్యదర్శి**

**రాత్రిపూట ఇళ్లలో పాములు తేళ్ళు వస్తున్నాయి.**

**భయాందోళనలో గిరిజనులు.**



**డుంబ్రిగుడ అస్త్రం ప్రతినిధి :** అంధకారంలో గిరిజన గ్రామాలు మగ్గుతున్న అధికారులు స్పందించకపోవడంపై సర్వత్ర విమర్శలు అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలంలోని సొవ్వ పంచాయితీ పరిధిగల 21 గ్రామాలకు పూర్తిస్థాయి వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్పందించాల్సిన పంచాయతీ కార్యదర్శి పంచాయతీ పై దృష్టి సారించకపోవడంతో ఆయా గ్రామ ప్రజలు రాత్రిపూట కాల కృత్యాలకు బయటకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నామని ప్రజలు స్థానిక విలేకరుల ముందు వాపోయారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 21 గ్రామాలకు ఏ ఒక్క గ్రామానికైనా పూర్తిస్థాయి వీధి బల్బులు అందించడం లేదని తెలిపారు. అరకోర వీధి బల్బులు పంపిణీ చేస్తూ చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎందుకు ఈ విధంగా అరకొర వీధి బల్బులు పంపిణి చేస్తున్నారు అని ప్రశ్నించగా డబ్బులు సరిపోలేదని సమాధానం చెప్పారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ పంచాయతీ గ్రామాలకు పూర్తిస్థాయి వీధి బల్బులు అందే విధంగా చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## కేజీబీవీ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ఎంమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మను గెలిపించు కొందాం,**

**టిడిపి డివిజన్ నాయకులు పాండురంగస్వామి**



**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** ఉత్తరంధ్ర ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా మండలంలో ఓటర్లను టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు కిల్లో బలరాం, కే జాగత్రాయ్ ఆధ్వర్యంలో ఓటర్లను కలసి రఘువర్మను ఓటు వెయ్యాలని పంప్లెట్ పంచుతూ ఓటర్లను ఓటు అడుగుతూ కోరారు.ఈ సందర్బంగా టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికల్లో పాలకపాటి రఘువర్మ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గత వైసిపి ప్రభుత్వం లో ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్థులను గాలికోదిసింది అని అందుకే వైసిపి కి ప్రజలు గుణపాఠం చెప్పారని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిన్నామని హామీలన్నీ కూటమి ప్రభుత్వం లో నెరవేరుతుందని యువ నాయకుడు నారా లోకేష్ నాడు చేసిన పాదయాత్ర లో అనేక సమస్యలు తెలుసుకొని ఉన్నారని ప్రజా సమస్యలు పరిస్కారం దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏ సమస్య ఉన్న ప్రభుత్వం దృష్టిలో తీసుకు రావాలని కచ్చితంగా కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తుందని కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో పాకాలపాటి రఘువర్మను ఓటు వేసి గెల్పించాలని టిడిపి డివిజన్ నాయకులు పాండురంగస్వామి ఓటర్లను విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం, జనరల్ సెక్రటరీ కొంతేరి జాగత్రాయ్, టిడిపి సీనియర్ నాయకులు గడ్డంగి రామూర్తి, సర్పంచులు ఒంటెడు లక్ష్మణ్, శివకుమార్, మహిళా నాయకురాలు కిల్లో సన్యాసమ్మ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామస్వామి, యూనిట్ ఇంచార్జి చిన్న బాబు, శేషు, బాలకృష్ణ, వీర్రాజు, జగ్గేష్, రామారావు, గడుతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## యారాడ బీచ్‌లో ప్రమాదం -లైఫ్ గార్డ్స్ అప్రమత్తం..!



**విశాఖపట్నం, మల్కాపురం అస్త్రం ప్రతినిధి :** సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో విశాఖపట్నంలోని యారాడ బీచ్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. బీచ్‌లో నలుగురు స్నేహితులు సముద్రంలో ఈదేందుకు దిగారు. అయితే, వారిలో ధన్వార్ సింగ్ (27),(విజయనగరం కు చెందిన యువకుడు,) రిప్ కరెంటులో చిక్కుకుని కొట్టుకుపోయే ప్రమాదంలో పడ్డాడు.అయితే, సముద్ర తీరాన్ని గమనిస్తున్న లైఫ్ గార్డ్స్ లోవ రాజు, లోవేష్ కుమార్, శ్రీనివాష్, కే. వెంకటేష్ అప్రమత్తమై వెంటనే స్పందించారు.వారి సమయోచిత చర్యలతో ధన్వార్ సింగ్‌ను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చారు.ఈ ఘటన నేపథ్యంలో పర్యాటకులు, స్థానికులు బీచ్‌లో దిగే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లైఫ్ గార్డ్స్ సూచనలను పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## రఘువర్మను గెలిపిద్దాం సమస్యలు పరిష్కరించుకుందాం

**పాడేరు ఎన్డీఏ కూటమి తెదేపా ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**



**అల్లూరి జిల్లా అనంతగిరి అస్త్రం ప్రతినిధి:** ఉత్తరాంధ్ర వెనుక బాటుతనాన్ని నిర్మూలించడానికిఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడి తీసుకురాగలశక్తి సామ్రాజ్యం కలిగిన నాయకుడు ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను గెలిపించుకొని ఉపాధ్యాయుల హక్కులు కాపాడుకుందామని పాడేరు ఎన్డీఏ కూటమి ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. సోమవారం పాడేరు మండల కేంద్రంలో గల గురుకుల ప్రభుత్వ కళాశాల, గురుకుల హై స్కూల్, గిరిజనబాలికల ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, విజేత జూనియర్ కళాశాల, పాడేరు నియోజకవర్గం నుండి ఐటిడీఏ లో సమావేశానికి హాజరైన ప్రధానఉపాధ్యాయులతో కలిసి కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ని మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడంలో రఘువర్మ కీలక పాత్ర పోషించారని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిపించి శాసనమండలిలో పంపిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమాయే విధంగా కృషి చేస్తారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు అక్కులు పోరాడి తీసుకురాగల వ్యక్తి రఘువర్మా అని కొనియాడారు.ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ రాజమండ్రి నారాయణ, ఎమ్మెల్సీ ప్రచార అబ్జర్వర్ అబ్జర్వర్ తోట రత్నం, సమ్మిడి ఉమా, పాడేరు వైస్ ఎంపీపీ గంగ పూజారి శివకుమార్,పాడేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డ వొప్పిడి వెంకటరమణ (బుజ్జి,)లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, జనసేన వీర మహిళ దివ్య లత పాల్గొన్నారు.

8

సామాన్యుడి ఆయుధం

ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం 25-2-2025


# ప్రజా సంక్షేమమే పవన్ కళ్యాణ్ ధ్యేయం

## రాష్ట్ర అభివృద్ధేలక్ష్యం.. జనసేన నేత శ్రీరామ్



**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ప్రజా సంక్షేమమే లక్ష్యం, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా జనసేన నేత, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారని మాడుగుల నియోజకవర్గ జనసేన నేత గుమ్మడి శ్రీరామ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఈరోజు రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధి పనులు జరుపుతున్నారన్నారు. గతంలో లేని విధంగా నేడు పంచాయతీరాజ్ శాఖ నిధులు అన్ని సక్రమంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా రహదారులు నిర్మిస్తూ డ్రైనేజీలు నిర్మిస్తూ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పంచాయతీలో డ్రైనేజీలు కడుతున్నారు, రోడ్లు వేస్తున్నారనే విషయం ప్రజలకు వివరించాలని, ప్రతి ఓటర్ కి ఓట్లు వేసిన ప్రజలకు తెలియాలని, అధినేత పవన్ కళ్యాణ్అధికారంలో లేనప్పుడే కోట్లాది రూపాయల సొంత నిధులు ప్రజలకు అందజేశారని,ప్రతి నియోజకవర్గ సాగునీరు అందిస్తున్నారు, తాగునీరు అందిస్తున్నారు. ఈరోజు పంటల పుష్కలంగా పండుతున్నాయంటే అది కూటం ప్రభుత్వ లక్ష్యమేనని, ఒక ముఖ్యమంత్రిగా గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి తన కేసులన్నీ పక్కన పెట్టించుకుని స్వార్థపూరిత రాజకీయం చేశారని, ప్రతిచోట ఆక్రమణలు దౌర్జన్యాలు దోపిల వంటి వాటికీ ప్రాధాన్యత ఇచ్చారన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో ఉన్న ఎమ్మెల్యేలు 151 మంది ప్రతి ఒక్కరికి అక్రమ కేసులు ఆర్థిక కేసులు ఉన్నవారందరికీ టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలు గెలిపించాడు, దోపిడీలను చేశారు. దౌర్జన్యాలు చేశారు.రేపిస్టులను కూని కూరలను ఎమ్మెల్యేను చేశారు. ఇచ్చిన హామీలు కూడా దరిద్రమైన హామీలు ఇచ్చాడని, సిపిఎస్ రద్దు అన్నాడు చేయలేదు. ఇసుక ఉచిత అన్నాడు చేయలేదు. సంపూర్ణ మద్యపానం అన్నాడు చేయలేదు. మద్యపాన నిషేధం అంటూ తానే మద్యపానం అమ్మించి వేలాది కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నాడని ఇన్ని సంవత్సరాల్లో ఇసుక రవాణాలో కోట్లాది రూపాయలు దోచుకున్నాడని, ఐదేళ్ల పాలనలో. రుషికొండను సైతం ముక్కలు చేసి సొంత జాగరిలా నిర్మించుకున్నాడని, తల్లిచెల్లిని కొట్టి బయటికి పంపాడు. కుటుంబ సభ్యులే దొంగ దొంగ అంటున్నారు జగన్మోహన్ రెడ్డిని. ఎన్నికల్లో గెలిచి ఏమి ఉద్ధరిస్తాడు, రాష్ట్రాన్ని తీసుకెళ్లి అమ్మి వేయడం తప్ప ఈ ఎన్నికల్లో గెలిచి ఉంటే సేల్ ఫర్ ఆంధ్ర అని రాష్ట్రాన్ని అమ్మేసేవాడని అది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. రాష్ట్రంతో పాటు జనాలను సైతం విదేశాలకు అమ్మేసేవాడని డబ్బు పిచ్చి జగన్మోహన్ రెడ్డికి అంతా ఇంతా లేదని లేదన్నారు. గతంలో ప్రయాణాలు చేయాలంటే ప్రాణాలు పోయేవని ప్రస్తుతం రహదారులు మరమ్మతులు చేయడమే కాకుండా పునర్నిర్మాణం చేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నా ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. నేడు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని. ఎటువంటి విషయాలు ప్రజల్లోకి చేరవేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త జనసైనికుడు కృషి చేయాలని ఆయన కోరారు.

# జీడిపంటకు మద్దతుధర పై అసెంబ్లీలో చర్చించాలి

## జీడీ పిక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## దేవరాపల్లిలో గిరిజన రైతులు ఆందోళన




దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : జీడీ పంటకు మద్దతు ధర కోసం అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని,జీడికి బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్టు బడులు కోసం రుణాలు మంజూరు చేసి ఈక్రాఫ్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని పలు గిరిజన గ్రామాల రైతులు సోమవారం సిపిఎం, గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దోర మట్లాడారు. ప్రతి సంవత్సరం జీడీ పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు దళారీల చేతిలో దోపిడీకి గురై తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిసం వత్సరం,వాణిజ్య పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుం టాయని కానీ జీడి పంటకు మాత్రం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. దీనిపై ఈరోజు అసెంబ్లీలో చర్చించి జీడికి బోర్డును ఎర్పాటు చేయాలని డిమాండ్ చేసారు,ప్రభుత్వం జీడీ పంటను ప్రభుత్వ గుర్తించక పోవడంతో ప్రవేటు వ్యపారులు దీనిని అవకాశంగా తీసుకొని తమకు ఇష్టం వచ్చిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని అగ్రహారం వ్యక్తం చేసారు ధర నిర్ణయంలో ఎటువంటి శాస్త్రీయత గాని, పారదర్శకత గాని లేదన్నారు ప్రతిసంవత్సరం జీడీ పిక్కలు 80 కేజీల బస్తా వ్యాపారులు 7000 రూపాయలకు మించి కోనుగోలు చేయడం లెదన్నారు.ఒక బస్తా జీడి పిక్కల నుండి 25 కేజీల పప్పు వస్తుందని కేజీ పప్పు ధర 800 రూపాయలు అంటే ఒక బస్తా పిక్కలు వలన 20 వేల రూపాయలు వస్తుందని తెలిపారు ఒక బస్తా పిక్కలు ప్రోసెసిడింగ్ కి 2000 రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు కోరిన విధంగా బస్తా జీడి పిక్కలు ధర 16,000 ప్రకటించిన ఇంకా వ్యాపారులకు 2000 రూపాయలు మిగులు తుందన్నారు దీంతో పాటు జీడి తొక్క,నూక ఇతర ఉపఉత్పత్తుల నుంచి కూడా వ్యాపారులు ఆదాయం పొందుతున్నారని తెలిపారు.దీని వలన అటు రైతులు ఇటు వినియోగ దారులు కూడా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.కాబట్టి ప్రభుత్వమే జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, డిమాండ్ చేసారు,జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ఆర్బికేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు, నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలని, స్థానికంగా పండిన జీడి పిక్కలు కొనుగోలు చేసిన తరువాత మాత్రమే విదేశీ జీడిపిక్కలు దిగుమతికి అనుమతించాలి. జీడి పరిశోధనా కేంద్రాలు ప్రాంతాలవారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి ఎకరాకు 9 వేల రూపాయలు రైతులకు క్షేత్రస్థాయిలో అందించాలని తెలిపారు.జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో జీడీ పంటకు బడ్జెట్లో నిధులు కేటాయించి మద్దతు ఇచ్చి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. దేముడు, డి.శంకర్, బి. నాగ్వేరరావు, డి.దాసు, కె. సుదర్శన్, కె. రామాస్వామి, ఇ. గోపాలుడు, పి. శ్రీరాం, మామిడి దేముడు, గూట్ల దేముడు, చేదల ఎరకన్నదోర, పి. మహాలక్ష్మి తో పాటు అధిక సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

# రఘువరన్ ను గెలిపించండి: మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నేతృత్వంలో ఉపాద్యాయ ఎమ్మెల్సీఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటి చేస్తున్న పాకలపాటి రఘువర్మ కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కొయ్యూరు మండలం యూచిడిపాలెం,పలకజీడి స్కూల్ కు వెళ్లి ఉపాధ్యాయులను కోరారు.డౌనూరు చిట్టింపాడు పాఠశాలలలో కొయ్యూరు మండల మహిళా అధ్యక్షురాలు బోణంగి సత్యవతి బూత్ ఇంచార్జి వారా కొండలారావు పలకజీడి యు చిడిపాలెం లోపాటి వెంకటేష్ స్థానిక తెలుగు యువత సిరిభాల రాజు,జుర్ర రమేష్ కార్య కర్తలు పాల్గొని ప్రచారం చేశారు.



# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ముషిడిపల్లి కేఎం పాలెం, ఏ. కొత్తపల్లి, పెదనందిపల్లి, చిననందిపల్లి గ్రామాలను ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు సోమవారం సందర్శించారు. ఆయా పంచాయతీల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, హెల్త్ సెంటర్లు, సచివాలయాలు,ఉపాధి హామీ పనుల తీరును పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. సచివాలయ సిబ్బంది. పనితీరును పరిశీలించారు. ఆయా గ్రామాల్లో శానిటేషన్ సంబంధించిన విషయాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ పి.వి.పి త్రినాథ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



### జల్జీవన్ మిషన్ బోర్ వేశారు

# మోటారు మరిచారు

### వేసవిలో గిరిజనులకు తాగునీటి కష్టాలు,

### దాహం తీర్చుకునేందుకు కలుషిత నీరే గతి

### రోగాల బారిన పడుతున్న ఆదివాసి గిరిజనులు



**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** గిరిజన ప్రాంతంలో చాలా గ్రామాలలో వేసవి దృష్ట్యా త్రాగునీటి (ఎద్దడి )కష్టాలు మొదలయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని ఇరాగాయి పంచాయితీ పరిధి వల్దిపనస లో మంచినీటి సమస్య పరిష్కరించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.సంవత్సరం క్రితం జల్జీవన్ మిషన్ పథకం ద్వారా బోరు నిర్మాణం చేపట్టి మోటార్ బిగించకపోవడంతో వేసవి దృష్ట్యా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అవసరాలకు పంట పొలాల్లో వచ్చేటటువంటి నీటిని తెచ్చుకుని త్రాగటం వల్ల వ్యాధుల భారీన పడుతున్నాము. త్రాగటానికి మంచి నీరు దొరక్క బురద నీరును త్రాగుతున్నాం.ఈ సమస్యలను అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న పత్రిక ప్రకటనలు వచ్చిన చూసి చూడనట్లు విని విననట్లు వ్యవహారిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న అధికారులు గిరిజనుల కోసం పనిచేయడానికి వచ్చారా లేక గిరిజనుల నిధులను స్వాహా చేయడానికి వచ్చారా!ఎన్నో ఏళ్ల నుండి ఐ టీ డి ఏ, ఉన్న గిరిజనుల కష్టాలు తీరింది లేదు, ఇకనైనా అధికారులు స్పందించి గిరిజనుల నీటికష్టాలకు శాశ్వత పరిస్కారం చూపగలరని గిరిజనులు వేడుకొంటున్నారు.

# తాసిల్దార్ పై కఠిన చర్యలు తీసుకుని గిరిజన మహిళకు న్యాయం చేయాలి

### జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ప్రజా సంఘ నాయకులు



**హుకుంపేట,అస్త్రం ప్రతినిధి :** హుకుంపేట మండల కేంద్రంలో గంపరాయి బాల ప్రభ అనే గిరిజన మహిళ తన భూమికోసం గత 24 రోజులుగా భూ న్యాయపోరాటం చేయటం విధితమే. ఈ విషయంలో హుకుంపేట తహసిల్దార్ పూర్తిగా గిరిజనేతరుడు మహమ్మద్ అలీ, ఆసిన్ బేగం అనే వ్యక్తిల వైపు పూర్తిగా కొమ్ముకాస్తూ 1/70 చట్టాన్ని పూర్తిగా కూని చేస్తున్నారని పాడేరు జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ గారికి పత్రం ప్రజా సంఘాలు వినతి పత్రం సమర్పించడం అయినది. అదేవిధంగా హుకుంపేట తహసిల్దార్ వారికి, పాడేరు సబ్ కలెక్టర్ వారు మూడు రోజుల్లో గవర్నమెంట్ స్థలంలో నిర్మించిన ఇల్లు కూల్చివేయాలని, ఇల్లు ముందు కంచెను మూడు రోజుల వ్యవధిలో వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ . తహసిల్దార్ గారు పట్టించుకోకుండా రోజుకు ఒక కొత్త నాటకం ఆడుతూ గిరిజనేత్రుడు కే పూర్తిగా వత్తాసు పలకటం పలు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని గంపరాయి బాల ప్రభ కు న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు సోమవారం పాడేరు జాయింట్ కలెక్టర్ ఫిర్యాదు చేశారు. జెయింట్ కలెక్టర్ స్పందిస్తూ త్రీ సభ్య కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించి బాల ప్రభ కు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకలు పెనుమాల లింగమూర్తి, కన్వీనర్ చిన్నస్వామి, భాను సిహెచ్ రావు గంపరాయి ఆదివాసి సేన కన్వీనర్ రాజబాబు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.